సంపుటి : 1 ఆగస్టు -2010 సంచిక : 12 Price-Rs. 20/-

# అద్భుతఘడియ

మాసపత్రిక

ADHBHUTHAGHADIYA

## గుంటూర్‌లో ఆల్‌నైట్ ప్రేయర్‌లో పరిశుద్ధాత్మ ప్రభంజనం



## NICEY'S(Shirley Prashastha) Birthday












Birthday Celebrations



అనాదశరణాలయంలోని 30 మంది పిల్లలకు పుస్తక బహూకరణ



A.L.S సర్టిఫికెట్ల బహూకరణ



Marriage Celebrations

## ప్రశాంత్ వర్ధన్ గారు అమెరికాకు తిరిగి వెళ్తుండగా వీడ్కోలు సభ మరియు Music Awards











**అత్యవసర ప్రార్థనా సహాయానికి ఫోన్లు : 0863-2354536, Cell : 9848113886**

## అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు



| ప్రతి సోమవారం | ప్రతి మంగళవారం | ప్రతి శనివారం రాత్రి |
| --- | --- | --- |
| ఉదయం గం. 6-30 ని.ల కు | ఉదయం గం. 6-30 ని.ల కు | సువార్తవాణి |
| శుభవార్త T.V. ఛానెల్లో | ఆరాధన T.V. ఛానెల్లో | T.V. ఛానెల్లో |
| | | గుంటూరుజిల్లా |


Regd. No. : GTR/58/2009-2011
RNI. No. : APTEL/2008/26593


To


If undelivered please return to :
ADBHUTHA GHADIYA
P.O. Box - 306,
Kannavarithota 4th Line,
GUNTUR - 522 004. A.P. INDIA



Printed at : Prasanthi Graphics, Kannavari Thota, 6th Line, GUNTUR - 522 004.

# అద్భుతఘడియ

Volume-9, May 2010


Chief adviser




అడ్రస్ :

**అద్భుతఘడియ**

**మాస పత్రిక**

**పోస్ట్‌బాక్స్ -306**

**హేనా మేన్షన్**

**222, కన్నావారితోట 4వ లైను,**

**గుంటూరు - 522004.**

A.P. ఇండియా


సంవత్సర చందా రూ. 200/-లు.
విడిప్రతి రూ. 20/-లు



**సంపాదకీయ శుభసందేశం** **ప్రభువైన యేసుక్రీస్తు వారి ఘనమైన నామములో మన పాఠకులందరికీ శుభాకాంక్షలు.**

అద్భుత ఘడియ' పత్రికా పాఠకులందరికీ నా శుభాకాంక్షలు. ఈ కల్లోలిత జగతిలో అపాయకరమైన దినములలో మనలను తన గాయపడిన ప్రక్కలోదాచి కాపాడ్తున్న మన మహిమగల ప్రభుమైన యేసుక్రీస్తు రక్షకునికే సమస్త ఘనతా.మహిమ ప్రభావములు కలుగునుగాక.

సాతాను తనకు మిగిలిన సమయం కొద్ది సమయమే అని ఎరిగి మహ క్రోధముతో మనపై దేవుని యెదుట అనేక నేరములు మోపి మనపై దాడి చేయచుండగా (ప్రకటన12.12.10) (జకర్య3.1.10) మనము ముందు దేవునికి లోబడి యేసునామములో వానిని ఎదిరించి (యాకోబు 4.7) దేవుని వాగ్దానం ప్రకారం (రోమ 16.20) వాన్ని మన కాళ్ల క్రింద చితక ద్రోక్కుదాం.(రోమ16;20) యేసునామంలో దయ్యపు శక్తులు మనకు లోబడక తప్పవు(లూకా 10;17)

కేవలం యేసురక్త ప్రభావాన్ని బట్టి అందులో నమ్మికయుంచి మనం పలుకుతున్న విశ్వాసపలుకులను బట్టి మనం సాతానును జయించగలుతున్నాం(ప్రకటన 12;11) ఈ పోరాటంలో మనం మన కీర్తి ప్రతిష్టలను.ఆస్థిపాస్థులను. కుటుంబాన్ని ప్రేమించే వారముగా వుండక మరణము మట్టుకు ప్రభుని, ఆయన పరిచర్యను ప్రేమించే వారముగా మాత్రమే వుండాలి.

ఈ అంత్యదినాల్లో మనం సాతాను దాడులను కాచు కోవడమే కాకుండా వానిపై ఎదురు దాడులు చేయాలంటే ప్రార్ధనారాధనలనే శిరస్త్రాణ కవచాలు ధరించుకోని రెండంచులు వాడిగల ఆత్మ సంబంధమైన వాక్య ఖడ్గంతో సాతానును వాని అనుచరగణాన్ని తుత్తునీయులు చేయాలి.

ఈ క్రమంలో ఆగస్టు నెలలో మలేషియా సింగపూర్ దేశాలలో పరిచర్యకై దైవజనులు శాంతవర్ధన్ గారి బృందం బయల్దేరుచుండగా అందులో నేను కూడా వెళ్తున్న సందర్భంలో దేవుడు మా బృందాన్ని మంచి ఆరోగ్య బలములు. ఆత్మభిషేకముతో మమ్ములను నింపి బలంగా వాడుకొనునట్లు పాఠకులు అనుదినం మా కోరకు ప్రార్ధించ మనవి. ఈ పరిచర్యలో మీరు కూడా పాలిభాగస్థులై దైవాశిస్సులు పొందగోరితే మీకానుకలను మాకు పంపవచ్చును. 15 రోజులు 2దేశాలలో నలుగురి బృందం పరిచర్యకై విమాన ఖర్చులకై 2 లక్షల రూపాయల్లు ఖర్చగునని అంచనా. ప్రార్ధన చేయండి.

ఇట్లు - మీ ఎడిటర్ , **షాలి**

**అత్యవసర ప్రార్ధనా అక్కరలకు ఫోన్లు (0863) 2354536, సెల్ : 9848113886**

**మీ జీవితానికి అవసరమైన అద్భుతం జరిగితీరాలంటే కనీసం 7 సార్లైనా క్రింది కూడికలకు క్రమంగా వచ్చి దైవాశీస్సులు పొందండి**

**GUNTUR** **స్థలం : గుంటూరు కన్నావారితోట 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో**

**సమయం : ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు**

**ప్రతినెల 2వ శనివారం రాత్రంతా సంపూర్ణ రాత్రి ప్రార్ధనారాధన**

**రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు మే 8 (మళ్లీ ఆగస్ట్ 14 రాత్రి)**

ఏ భేదమును లేక అందరికి ప్రేమ పూర్వక ఆహ్వానం

**VIJAYAWADA** **అద్భుతఘడియ మహిమాన్విత మహాసభ** **(మళ్లీ ఆగస్ట్ 21 సాయంత్రం)**

**స్థలం : విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో (హోటల్ ఐలాపుర వెనుక)**

**సమయం : ప్రతినెల మూడవ శనివారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు**

**వివరాలకు : డా॥ జేకె 9849819094, 9848113886**

**ముఖ్య గమనిక** పరిచర్యకోసం మీ కానుకలను, క్రాస్‌చేసిన మీ చెక్కులను, డ్రాఫ్టులను Good News Messengers పేరున తీసి రిజిస్టర్డ్ పోస్ట్‌లో క్రింది అడ్రసుకు పంపండి. ఆన్‌లైన్ ద్వారా డబ్బు పంపేవారు వొక పోస్ట్ కార్డ్ పై ఆ వివరాలను మాకు తెలియచేయాలి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్, కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004.

ఈ పత్రిక సంవత్సరమంతా మీ గృహాన్ని దర్శించాలంటే నేడే మీ సంవత్సర చందా రూ. 200/-లు పంపించమనవి.

ఆన్‌లైన్ అకౌంట్ నెం. **10145262311**

గుంటూరు S.B.I. నగరంపాలెం బ్రాంచి నంబర్ **4104** అకౌంట్ హోల్డర్ **M.S. శాంతవర్ధన్**

గమనిక : Online ద్వారా డబ్బు పంపేవారు ఖచ్చితంగా ఎప్పుడు, ఎంత డబ్బు ఎందుకు మాకు పంపారో వొక Post Card ద్వారా మాకు తప్పనిసరిగా తెలియజేయాలి.

***Congratulations!*** **Wedding Bells**

1. Jesas babu weds Spandana at Ongole,

2.kumar weds Gayatri at Guntur

## ప్రభువునందు మృతులు ధన్యులు

**1.మాస్టర్ నీదీష్ (ఆదోని), 2. శ్రీమతి పంకజం హర్షవర్ధన్ (గుంటూరు), 3.శ్రీమతి రోజ్‌మండ్ (ఒంగోలు),4.శ్రీమతి తామేశ్వరావ్(గుంటూరు), 5.శ్రీమతి రోజారాణి(గుంటూరు)**

గమనిక :- పాఠకులు ఈ కుటుంబసభ్యుల ఆదరణ నిమిత్తం ప్రార్థించండి. ఈ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. - ఎడిటర్.

## 2010 జూలై – బైబిల్ క్విజ్ సమాధానాలు

(1) ప్రకటన 15:2,3 (2) రూతు 1:14 (3) ఆది 33:12 (4) అపో.కా. 10:22 (5) ఆది 20:3 (6) అపో.కా 10:3 (7) ఆది 28:12 (8) ఆది 43:34 (9) యోనా 2:1 (10) సంఖ్యా 23:14

**విజేతలు : ఎవరూ లేరు**

## 2010 జూలై – బైబిల్ క్విజ్ ప్రశ్నలు

**(1)** సితారాను, సానికను వాడుక చేసే సిద్ధహస్తుడెవరు? **(2)** నీటిపై నడిచిన నరుడెవరు ? **(3)** గోడవైపు తిరిగి గోల్లుమని. ఏడ్చి మేలు పొందినవాడెవడు ? **(4)** ప్రపంచంలోని మెదటి జంతుప్రదర్శనశాల ఎక్కడ వుంది? **(5)** ఖైది ఒక్కడు కానరాక కావలివారు చంపబడ్డారు ఎవరా ఖైది? **(6)** గలియలోని గ్రుడ్డివాడైన గారడి వాడెవడు? **(7)**కణతలో మెకు కొట్టినకాంత ఎవరు? **(8)**ఒక్క యింటనే 3మరణం, ఒక్కని జననం ఎక్కడ? **(9)**కరువుబాధితులకు సాయపడిన సోదరులెవరు? **(10)** ఉష్ణధారల ఉనికిని తెలిపిన ఉత్తముడెవరు?

మీ సమాధాన పత్రాలు ఆగస్ట్ 20 వ తేదీలోగా మాకు చేరేటట్లు 5 రూ॥ల రెండు పోస్టల్ స్టాంపులు కూడా మాకు జతచేసి పంపాలి. మా అడ్రస్ : అద్భుతఘడియ, బైబిల్ క్విజ్, P.O. Box : 306, గుంటూరు–522 004. ఇండియా.

### అద్భుతఘడియ యువతాపథకంలోని YOUNG PARTNERS కు ముఖ్య గమనిక

గతంలో మన అద్భుతఘడియ Young Partners లో చేరిన (ఈ సంవత్సరం చేరినవారుకాదు) వారు మీ ప్రస్తుత ఫోటోలను, మీ ప్రస్తుత వివరాలను మాకు పంపి మీ latest వివరాలను మా Computer లో పొందుపరచటానికి సహకరించమనవి. మీరు ప్రస్తుతం ఏం చేస్తున్నారో, ఎక్కడున్నారో ఎలా వున్నారో మీ కోసం బలంగా ప్రార్థించే నిమిత్తం మేము తక్షణం మీ ప్రస్తుత వివరాలన్నిటిని తెలుసుకోగోరుతున్నాం.

### మీ బిడ్డలను మన అద్భుతఘడియ YOUNG PARTNERS పథకంలో నేడే చేర్చండి

మీ బిడ్డల బంగారు భవిత నిమిత్తం నేడే మీ పిల్లలను మన అద్భుతఘడియ Young Partners Plan లో చేర్పించండి. Good News పరిచర్య నిమిత్తం వొక్కొక్కరికి రూ. 2000/–లు కానుకతో పాటు ఆ బిడ్డ నేటి 2 Passport Size ఫోటోలు, పుట్టినదేది, చదువు, వారి జీవితానికి అవసరమైన అక్కరలను వివరంగా మాకు వ్రాసి పంపండి.

**గమనిక :** ఈ కానుక మొత్తానికి 4 కంతులలో కూడా వొక్కొక్కటి రూ. 500/–లు చొప్పున పంపవచ్చును.

### మీ కానుకలు పంపాల్సిన విధానం

Good News Messengers వారి 12 రకాల పరిచర్యల నిమిత్తం మీ చెక్కులు, డ్రాఫ్టులు Good News Messengers పేరు మీద క్రింది అడ్రసుకు పంపండి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్ డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,**

**ఎల్షద్దాయ్‌చర్చి, 222 కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004. ఆంధ్రప్రదేశ్. ఇండియా.**

**గమనిక : మీ M.O. లు కూడా పై అడ్రసుకు పంపవచ్చును.**



బిషప్ డా॥ **M.S.శాంతివర్ధన్** గారు
**(అద్భుతఘడియ T.V. కార్యక్రమ దైవసందేశకులు)**

# స్వాతంత్ర్యము(దైవసందేశం)

స్వాతంత్ర్యం అనేది చాలా ప్రశస్తమైన పదం. దేవుడు సర్వస్వతంత్రుడు. ఆయన సర్వ సార్వభౌమ అధికారం కలిగిన మహోన్నతుడు. ఆయనను ఎవరు కూడా 'నీవు ఇలా చెయ్యి, అలా చెయ్యి అని నిర్దేశించజాలరు'. ఆయన ముల్లోకాలలో (భువిలో,పరలోకంలో,పాతాళలోకంలో) తన యిష్టం వచ్చినదిచేయడానికి సర్వశక్తిగలిగిన దేవునిగా, సర్వాధికారియైన దేవుడుగా వున్నాడు.

**"మా దేవుడు ఆకాశమందున్నాడు. తన కిచ్చవచ్చిననట్లుగా సమస్తమును ఆయన చేయుచున్నాడు"** కీర్తన 115:3

**"నేను యెహోవాను, సర్వశరీరులకు దేవుడను, నాకు అసాధ్యమైనదేదైన నుండునా?** (యిర్మియా 32:27)

యోబు భక్తుడు ఆ సత్యాన్ని గ్రహించాడు. అందుకే ఈ రీతిగా దేవుని యెదట సెలవిచ్చాడు. అంతేగాదు తన్నుతాను అసహ్యించుకొని దేవుని యెదుట పరిపూర్ణ తగ్గింపుతో ఈమాట పలికాడు.

**"అప్పుడు యోబు యెహోవాతో ఈలాగు ప్రత్యుత్తరమిచ్చెను. నీవు సమస్త క్రియలను చేయగలవనియు నీవు ఉద్దేశించినది ఏదియు నిష్ఫలము కానేరదనియు నేనిప్పుడు తెలిసికొంటిని. జ్ఞానములేని మాటలచేత ఆలోచనను నిరర్థకము చేయు వీడెవడు? ఆలాగున వివేచనలేనివాడనైన నేను ఏమియు నెరుగక నా బుద్ధికి మించిన సంగతులను గూర్చి మాటలాడితిని. నేను మాటలాడగోరుచున్నాను దయచేసి నా మాట ఆలకింపుము. ఒక సంగతి నిన్ను గూర్చిన వార్త నేను వింటిని. అయితే ఇప్పుడు నేను కన్నులార నిన్ను చూచు చున్నాను. కావున నన్ను నేను అసహ్యించుకొని, ధూళిలోను బూడిదెలోను పడి పశ్చాత్తాపపడుచున్నాను"** యోబు 42:1-6

ఆయన సంపూర్ణ స్వతంత్రం కలిగిన దేవుడుగా వున్న ఎన్నటెన్నటికి ఏ తప్పు చేయడు. ఎందుకంటే బుద్ధి జ్ఞానంల సర్వసంపదలు ఆయన యందే గుప్తంలై యున్నాయ్' (కొలస్సై 2:3). ఆయన ఎవనిని కరుణించాలంటే వానిని కరుణించగలడు.

**"అందుకు మోషేతో ఈలాగు చెప్పుచున్నాడు ఎవనిని కరుణింతునో వానిని కరుణింతును; ఎవని యెడల జాలి చూపుదునో వానియెడల జాలి చూపుదును. కాగా పొందగోరువానివలననైనను, ప్రయాసబడువాని వలననైనను కాదు గాని, కరుణించు దేవుని వలననే అగును"** రోమా 9:15-16.

## స్వతంత్ర జీవిగా సృజింపబడిన మానవుడు

దేవుడు నరుని స్వతంత్ర జీవిగా సృష్టించాడు. ఆది మానవుడైన ఆదామును ఒక బానిసగా, ఒక యంత్రంగా తన చేతిలోని ఒక కీలు బొమ్మగా దేవుడు సృజించలేదు. అలాగున ఒక మర యంత్రంగా, దాసునిగా, దేవుడు ఆదిమానవుడైన ఆదామును సృష్టించి వున్నట్లయితే అతడు నిషిద్ధఫలం తినేటప్పుడు దేవుడు వచ్చి అతని చేతిలోని నిషిద్ధ ఫలాన్ని బలవంతంగా లాక్కొని దూరంగా తీసి పారవేసేవాడే. తప్పిపోయిన కుమారుడు తన ఆస్తినంతా వేశ్యలపైనా దుర్వసనాలపైనా ఖర్చుపెడ్తుంటే అతని తండ్రి వెళ్లి అడ్డుకొని అతని బంధించి ఇంటికి తీసుకొని రాలేదు. తండ్రి అనుగ్రహించిన స్వేచ్ఛను దుర్వినియోగపరచి దుస్థితిలోనికి దిగిన కుమారుడే జ్ఞానోదయం కలిగి పశ్చాత్తాప్త హృదయుడై తండ్రి వద్దకు మరలి వచ్చాడు (లూకా 15:11-32).

నరుడు తాను కోరుకొన్నది చేయగలగడానికి దేవుడు సంపూర్ణ స్వతంత్ర్యాన్ని అనుగ్రహించాడు. అందుకే నరుని వ్యక్తిత్వం స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని ప్రేమిస్తుంది. ఒకరి చేత అదుపు చేయబడడానికి, వారి చెప్పుచేతుల్లో బందీలుగా వుండడానికి నరుడు సర్వసాధారణంగా యిష్టపడడు.

నాలాంటి కొందరైతే స్వాతంత్ర్యాన్ని కోల్పోయే బదులు ప్రాణాలు కోల్పోయినా మంచిదని విశ్వసిస్తారు. విదేశీ పరిపాలన ఎంత మేలుకరంగా, వైభవంగా వున్నా, విదేశీయుల పరిపాలనలో మ్రగ్గిపోవడానికి ఏ జాతి ఒప్పుకోదు.

John Milton అనే మహా ఆంగ్లకవి 'Paradise Lost' అనే మహాకావ్యాన్ని రచించాడు. అందులో సాతాను యొక్క వైఖరిని యిలా వెల్లడి చేశాడు. 'Satan says that it is better to reign in hell than to serve God in Heven' పరలోకంలో దేవున్ని సేవించడం కంటే కూడా పాతాళంలో అధికారం చెలాయించడమే మేలు అని సాతాను తలపోస్తాడట.

## తన స్వాతంత్ర్యాన్ని అమ్మివేసిన నరుడు

దేవుడు తనకు అనుగ్రహించిన ప్రశస్తమైన స్వాతంత్ర్యానిన నరుడు సాతానుకు అమ్మివేశాడు. సాతాను చెప్పిన మోసపు మాటలను విశ్వసించి హవ్వ దేవుడు నిషేధించిన ఫలాన్ని తిని ఈలోకంలోనికి పాపం ప్రవేశపెట్టడమే గాక సాతాను బంధకాలలో చిక్కుకొని పోయింది. అలాగే ఆదాము కూడా దేవుని పట్ల తిరుగుబాటు చేసి దేవుడు తినకూడదని నిషేధించిన ఫలాన్ని తిని కూడా తాను సాతాను కబంధహస్తాల్లో చిక్కుకొని నరక పాత్రుడయ్యాడు. మనకు అన్ని విషయాల్లో స్వాతంత్ర్యం అనుగ్రహింపబడినప్పటికిని అన్నియు చేయదగినవి కావుగదా? (I కొరింథి 10:23).

ఇలా సాతాను చేతులలో చిక్కుకు పోయిన మానవుని సాతాను కబంధ హస్తాల నుండి రక్షించడానికే దేవాది దేవుడు నరావతారిగా ఈలోకానికి వచ్చి సిలువలో బలైపోయి మానవునికి రక్షణను, సాతాను సంకెళ్ల నుండి విడుదలను, విమోచనను ప్రసాదించాడు.

## స్వాతంత్ర్యం లేని స్థితి

తాను చేయాలనుకున్న మేలు చేయలేక చేయకూడదన్నటువంటి కీడునే మానవుడు చేసే సంకట స్థితిలో నేడు వున్నాడు. అందుకే పౌలు భక్తుడు ఈ రీతిగా వాపోయాడు.

**"నాయందు, అనగా నా శరీరమందు మంచిది ఏదియు నివసింపదని నేనెరుగుదును. మేలైనది చేయవలెనను కోరిక నాకు కలుగుచున్నది గాని, దానిని చేయుట నాకు కలుగుట లేదు. నేను చేయగోరు మేలుచేయక చేయ గోరని కీడు చేయుచున్నాను. నేను కోరని దానిని చేసిన యెడల, దానిని చేయునది నాయందు నివసించు పాపమే గాని యికను నేను కాదు. కాబట్టి మేలు చేయగోరు నాకు కీడుచేయుట కలుగుచున్నదను ఒక నియమము నాకుకనబడుచున్నది. అంతరంగపురుషుని బట్టి దేవుని ధర్మశాస్త్రమునందు నేను ఆనందించు చున్నాను గాని వేరొక నియమము నా అవయవములలో ఉన్నట్టు నాకు కనబడుచున్నది. అది నా మనస్సు నందున్న ధర్మశాస్త్రముతో పోరాడుచు నా అవయవములలో నున్న పాపనియమమునకు నన్ను చెరపట్టి లోబరచుకొనుచున్నది. అయ్యో, నేనెంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్నెవడు విడిపించును?"** రోమా 7 : 18-24.

ఉదాహరణకు 40 రాత్రులు ఎంతో నిష్టగా ఉపవాసవ్రతం ఆచరించాలని ఒకడు ప్రారంభించినా దాన్ని కొనసాగించలేక పోతున్నాడు. మద్యం త్రాగకూడదు అని అనుకుంటూనే వెళ్ళి మద్యం త్రాగుతున్నాడు. వ్యభిచరించకూడదని అనుకుంటూనే వ్యభిచార సంబంధమైన ఫోటోలను, సినిమాలను ఇతరమైన వాటిని చూచి (యెహెజ్కేలు 23:25 & 49) కాముక వ్యామోహ చూపుతో పతనమై రహస్యంగా వ్యభిచార క్రియలు జరిగిస్తూ HIV లాంటి మరణకరమైన వ్యాధులకు గురై విలపిస్తున్నాడు. గయ్యాళియైన భార్యతో సౌమ్యంగానే మాట్లాడాలని నిర్ణయించుకొన్న పురుషుడు ఆమె మాటలతో రెచ్చగొట్టబడి సహనాన్ని సమయమనాన్ని కోల్పోయి ఆమెను చావబాదుతున్నాడు. కాబట్టి మంచిగా జీవించాలనే కోరిక వున్నప్పటికి మానవుడు స్వతః సిద్ధంగా పాప స్వభావాన్ని కలిగి వున్నందును బట్టి సాతాను చేతులలో బందీ అయిపోయి వాడునడిపించిన రీతిగానే నడుస్తూ యితరులకు కీడు కలుగజేస్తూ తన స్వంత శరీరానికి హానికరంగా నడుచుకుంటూ పతనమైపోతున్నాడు. యిటువంటి స్థితిలో నుండి మానవున్ని ఎవరు విడిపిస్తాడు? మనం ఎలా పాప నియమం మీద విజయాన్ని సాధించగలం? కేవలం పరిశుద్ధాత్మ అభిషేకం ద్వారానే మనకు పాపంపైన విజయం సంప్రాప్తమవుతుంది.

**"మీ అపవిత్రత యావత్తు పోవునట్లు నేను మీ మీద శుద్ధజలము చల్లుదును, మీ విగ్రహముల వలన మీకు కలిగిన అపవిత్రత అంతయు తీసివేసెదను. నూతన హృదయము మీకిచ్చెదను. నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలో నుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీ యందుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొను వారినిగాను మిమ్మును చేసెదను"** (యెహెజ్కేలు 36:25-27).

పరిశుద్ధజలమైన యేసురక్తంలో కడుగబడి పరిశుద్ధాత్మ పూర్ణులమైనప్పుడే జయ జీవితాన్ని జీవించగలం.

## నిజమైన స్వాతంత్ర్యాన్ని అనుగ్రహించే దేవుడు యేసుప్రభువు

కొంతమంది దేవతలు నాకు నీవు బలియివ్వాలి. ఈ బలి యివ్వాలి, దోపిడి యివ్వాలి. ఆ కానుక యివ్వాలి. ఈ కానుక యివ్వాలి అప్పుడే నీకు మేలు కలిగిస్తానని లేకుంటే నిన్ను సంహరిస్తానని బెదిరించే దేవతలుగా వుంటాయ్. యేసుప్రభువు తాను వుచితంగా అనుగ్రహించే రక్షణ విమోచనల నిమిత్తం, మానవుని దగ్గర నుండి ఏ డబ్బు, దస్కం ఆశించడుగానీ అతని హృదయాన్ని మాత్రం ఆశించేవాడుగా వున్నాడు.

**"నా కుమారుడా, నీ హృదయమును నాకిమ్ము. నా మార్గములు నీ కన్నులకు ఇంపుగా నుండనిమ్ము"** (సామెతలు 23:26).

యేసుప్రభువు మాత్రమే స్వాతంత్ర్యాన్ని అనుగ్రహించి మనకు రక్షణ దయచేయ గలిగిన దేవుడు (మత్తయి 11:28).

యేసు ప్రభువును దేవుడు మానవులను రక్షించడానికి ఏర్పరచుకున్నాడు.

**"అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననునదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలుచేయుచు, అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను"** (అపొ.కా. 10:38).

యేసుప్రభువు ఈలోకానికి వచ్చిన ప్రముఖమైన కారణం బంధించబడిన వారికి విడుదల దయచేయడానికే. మనలనాయన ధర్మశాస్త్ర విధుల నుండి కూడా విడిపించాడు.

**"ప్రభువు ఆత్మ నామీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును నలిగిన వారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు"** లూకా 4 : 18,19.

## యేసుక్రీస్తు రక్త ప్రోక్షణ వల్లనే మనకు విడుదల

ఐగుప్తు దాస్యత్వం నుండి ఇశ్రాయేలు ప్రజలు ఏ రీతిగా తప్పించుకున్నారు. మరణదూత బలం నుండి వారి ప్రాణాలు ఏరీతిగా కాపడబడ్డాయి. కేవలం పస్కాబలిరక్త ప్రోక్షణ వల్లనే యిటువంటి కాపుదల వారికి సంప్రాప్తమైంది. మనకు కూడా కేవలం యేసుక్రీస్తు రక్త ప్రోక్షణను బట్టే యిటువంటి స్వాతంత్ర్యం సమకూడుతుంది. మనలను సాతాను దాసత్వంలో బంధించగల్గుతున్నది. మన పాప ప్రభావమే. పాపము చేయువాడు పాపమునకు దాసుడు. ఆ పాపముల నుండి మనం ఏరీతిగా రక్షించబడగలమో క్రింది వాక్యం స్పష్టం చేస్తోంది.

**"అయితే ఆయన వెలుగులో నున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసురక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును. మనము పాపము లేనివారమని చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదు. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును. మనము పాపము చేయలేదని చెప్పుకొనిన యెడల, ఆయనను అబద్ధికునిగా చేయువారమగుదుము; మరియు ఆయన వాక్యము మనలో ఉండదు"** ( I యోహాను 1:7-10)

## ప్రభువు అనుగ్రహించే వివిధ రకాలైన విమోచనలు

**1. పాపం నుండి విడుదల :** దేవుడు యేసు నందలి మన విశ్వాసాన్ని బట్టి ముందుగా మనలను మన పాపముల నుండి మనలను విడుదల చేస్తున్నాడు. పాపులను క్షమించే అధికారం ఆయనకు పూర్తిగా వుంది. పాప పశ్చాత్తాపంతో పాపినైన వానిని క్షమించి ఆయన యొద్దకు వచ్చిన వారిని ప్రభువు తన కృపను బట్టి నీతిమంతులుగా తీర్చి వారి పాపం నుండి వారిని విడుదల చేస్తాడు. మార్కు 2:1-12 వచనాల్లో మనం చూసినట్లయితే వ్యాధితో మంచంపట్టి పరుపుతోనే ప్రభుని పాదాల చెంతకు చేర్చబడిన వ్యక్తికి ఆ రీతిగా దేవుడు పాపముల నుండి

విడుదలను, వ్యాధి నుండి విడుదలను దయచేయడం మనం చూస్తున్నాం.

దేవుడు పాపము నుండి, పాప శిక్ష నుండి మాత్రమే గాక పాపప్రభావం నుండి కూడా మనలను విడుదల చేస్తున్నాడు. అంటే యిక ముందు పాపం చేయకుండా వుండటానికి, ఆదేశిస్తున్నాడు.

**" అందుకు యేసు - నేనును నీకు శిక్ష విధింపను; నీవు వెళ్లి ఇక పాపము చేయకుమని ఆమెతో చెప్పెను"** యోహాను 8:11.

**"అటుతరువాత యేసు దేవాలయములో వానిని చూచి- ఇదిగో స్వస్థతనొందితివి; మరి యెక్కువ కీడు నీకు కలుగకుండునట్లు ఇకను పాపము చేయకుమని ఆదేశించాడు''**

యోహాను 5:14. ఇలా పాపం చేయకుండా వుండగలిగేశక్తిని కూడా దేవుడు తన ఆత్మ ద్వారా మనకనుగ్రహిస్తున్నాడు

**"కాబట్టి యిప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు. క్రీస్తు యేసునందు జీవము నిచ్చు ఆత్మయొక్క నియమము పాపమరణముల నియమము నుండి నన్ను విడిపించెను. ఎట్లనగా ధర్మశాస్త్రము దేనిని చేయజాలక పోయెనో దానిని దేవుడుచేసెను"(రోమా8;2)**

**"దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు పాపముచేయడు; వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు"(1 యోహాను 3:9).**

చిట్ట చివరకి ఆయన మనలను పాప ప్రదేశం నుండి కూడా (ఈలోకం నుండి కూడా) మనకు విడుదలను కలుగజేస్తాడు.

ప్రభువు మన పాప స్వభావం నుండి మనకు విడుదల కలుగజేయగలడు. సమరయస్త్రీకున్న పాప స్వభావాన్ని తొలగించి దేవుడామెకు ఆత్మల రక్షణ దాహాన్ని దయచేశాడు.

## బలహీనపరచే సాతాను శక్తుల నుండి విడుదల

లూకా 13 : 10-17 వచనంలో బలహీన పర్చే దయ్యం పట్టి 16 సం॥రాల నుండి సాతాను కట్లలో మ్రగ్గిపోతున్న విశ్వాసియైన ఒక స్త్రీని (ఆమె విశ్వాసి కాబట్టి ప్రభువు ఆమెను అబ్రహాం కుమార్తెగా పేర్కొన్నాడు కొన్నిసార్లు కొంతమంది విశ్వాసులను సైతం బలహీన పర్చే దయ్యాలు పట్టి జబ్బులు కలుగజేసి పీడిస్తాయి). ప్రభువు కనికరించి ఆమెను బలహీనపరచే దయ్యం నుండి, 16 సం॥రాల నుండి వున్న సాతాను కట్ల నుండి విడుదల చేసి మహిమ పొందాడు. దేవునికి స్తోత్రం హల్లెలూయా! యేసుప్రభువు నీకు సహజంగా వచ్చిన పాప స్వభావం నుండి కూడా నీకు విడుదల దయచేయగలడు. ఎన్నో ఏండ్ల నుండి వుండే త్రాగుడు, జూదం మొదలైన కట్ల నుండీ దేవుడు విడుదల కలుగజేయగలడు.

ప్రియ విశ్వాసి! సాతాను కట్లలో నీవు మ్రగ్గుతున్నావా? నీకు బాల్యం నుండి వున్న సాతాను దురలవాట్ల కట్ల నుండి కూడా దేవుడు నీకు విడుదల దయచేయగలడు. గెరాసేను ప్రాంతంలో వేలాదిదయ్యాలు పట్టి పీడిస్తున్న వ్యక్తిని ప్రభువు వాటి నుండి అతన్ని విడుదల చేసి స్వస్థచిత్తునిగా చేశాడు. నీ మానసిక రోగాల నుండి Depression నుండి, Devil's Oppression నుండి కూడా యేసయ్య నీకు అద్భుతయైన విడుదల కలుగజేసి నిన్ను ఆయన తన సాక్షిగా చేసి వాడుకోగలడు.

**“ఆయన మాటవలన దయ్యములను వెళ్ళగొట్టి రోగులనెల్లను స్వస్థపరచెను. అందువలన - ఆయనే మన బలహీనతలను వహించుకొని మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయా ద్వార చెప్పబడినది నెరవేరెను”** మత్తయి 8:17;

**“నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. మన వ్యసనములను వహించెను. అయినను మొత్తబడినవానిగాను దేవునివలన బాధింపబడినవానిగాను శ్రమనొందినవానిగాను మనమతనిని ఎంచితిమి. మన అతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను. అతడు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది”** యెషయా 53:4-5.

ఈ రీతిగా యేసుప్రభువు మానవుని పాపం నుండి, పాపపు శిక్ష నుండి పాపపు స్వభావం, పాప ప్రభావం నుండి వ్యాధుల నుండి, సాతాను శక్తుల నుండి లోకం, లోకాశల నుండి పాపపు దురలవాట్ల నుండి సంపూర్ణమైన విడుదలను కలుగజేస్తున్నాడు.

India దేశం పరాయి వారి చేతినుండి స్వాతంత్ర్యం పొందింది. అయితే నిజమైన స్వతంత్ర్య ఫలాలను భారతదేశంలో అధిక సంఖ్యలో వున్న నిరుపేద భారతీయులు అనుభవించలేక పోతున్నారు. పలు పొరుగు దేశాల నుండి మనకు విపత్తు వాటిల్లుతోంది. వీటన్నిటి నుండి మనలను మనం రక్షించుకోవాలంటే మనం జాగరూకులమైన మన హక్కుల నిమిత్తం పోరాడవలసివుంది. స్వార్థ పరులైన నాయకులను తృణీకరించి ప్రజా సంక్షేమం కోరే పాలకులకు పట్టం కట్టాల్సివుంది. అలాగే యేసుప్రభుని నుండి ఆత్మీయ స్వాతంత్ర్యాన్ని పొందిన మనం పరిశుద్ధాత్ముని పొంది నిరంతరం సాతాను శక్తులను చీల్చి చెండాడుతూ మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా వుంది.

**“సమాధాన కర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రిందశీఘ్రముగా చితుక త్రొక్కించును. మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడైయుండును గాక”** రోమా 16:20.

మనకు దేవుడిచ్చిన స్వాతంత్ర్యాన్ని వాడుకోవాలి, కాపాడు కోవాలి. కానీ దుర్వినియోగం చేయకూడదు.

---

## రాష్ట్రీయ. జాతీయ. అంతర్జాతీయ వార్తలు

★ కాంగ్రెస్ పార్టీకి చెందిన, పార్లమెంట్ సభ్యుడు శ్రీ. Y.S.జగన్మోహన్ రెడ్డికి అనుచరుడైన శ్రీ అంబటి రాంబాబును. ఆంధ్రప్రదేష్ ముఖ్యమంత్రి శ్రీ రోశయ్య గారిని విమర్శించినందున కాంగ్రెస్ పార్టీనుండి బహిష్కరించారు.

★ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చిత్తు.చిత్తుగా ఓడిపోయింది.

★ రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్షనాయకుడు, ఆంధ్ర ప్రదేష్ మాజీ ముఖ్యమంత్రి గారైన శ్రీ చంద్రబాబునాయుడు గారు జాబ్లీ ప్రాజెక్టును చూడాలని మహరాష్ట్ర సరిహద్దుకు అనుచరులతో సహవెళ్లి అరెస్ట్‌చేయబడి తిరిగి మహరాష్ట్ర ప్రభుత్వంచే దౌర్జన్యంగా విమానంలో ఆంధ్రప్రదేష్‌కు పంపించి వేయబడ్డారు. ఉపన్నికల్లో వారి పార్టీ పదిచోట్ల డిపాజిట్లు కోల్పోయింది.

★ ప్రఖ్యాత భారతీయ బాడ్మింటన్ ప్లేయర్ నైనా ఆ క్రీడలో ప్రపంచంలో 2వ ఖేల్‌రత్న అవార్డును స్థానాన్ని సంపాదించారు.

★ అమెరికాలోనిచీవష్‌శీటీని పట్టణంలో జేసన్‌వాలెస్ అనే అమెరికన్ జాతివైషమ్యంతో తనరూంమేట్ అయిన భారతీయుడు లక్ష్మీ నారాయణ్ రెండుకళ్లను తన చేతులతో క్రూరంగా పెకలించివేశాడు.

★ సింగపూర్‌లో లక్షలమంది విదేశీయులలో నాలుగవ వంతు భారతీయులే అని వెల్లడి చేయబడింది.

## 6.నడవ లేని నన్ను దైవజనుడు యేసు నామంలో నడిపించాడు



నేనొక అన్యురాలిని నాకు జన్మతో వచ్చిన పోలియో వ్యాధిని బట్టి నడవలేక పోయేదాన్ని. దైవజనులు శాంతవర్ధన్ గారు మాగ్రామానికి వచ్చి సభ జరిపి నన్ను యేసు నామంలో చక్కగా నడిపించారు. అప్పట్నుండి నేను బాగా నడవగలుగుతున్నాను. దేవునికి స్తోత్రం! నేనొక్కదాన్నే మా ఇంట్లో శాంతవర్ధన్ గారి దైవసందేశం వలన యేసుప్రభుని నమ్ముకొని అయ్యగారి ద్వారా బాప్తిస్మం పొందుకున్నాను.

నా జీవితంలో జరిగిన అద్భుతాన్ని చూసి మా ఇంటివారు నెమ్మదిగా ప్రభుని నమ్మడం ప్రారంభించారు. ముఖ్యంగావారు శాంతవర్ధన్ గారి ప్రార్ధనా ప్రభావాన్ని గ్రహించి వారి ప్రార్ధనల కోసం అడిగి తమ జీవితాలలో దేవుని మహిమను రుచి చూశారు. మా అక్కగారు మగబిడ్డ పుట్టాలని ఎంతమంది దేవుండ్లకు మొక్కి ఎన్నినోములు నోచినా ఫలితం లేక పోయింది. దాంతో ఆమెను శాంతవర్ధన్ గారి దగ్గరకు తీసికెళ్లి ప్రార్ధన చేయించాను.' నీకు మగబిడ్డ పుట్టాడు పో' అన్నారు శాంతవర్ధన్ గారు ఆమెకోసం ప్రార్ధించి. వారి వాక్కునెరవేరి మా అక్కకు యేసయ్య మగబిడ్డను ప్రసాదించాడు.మా ఇంకొ అక్కయ్య బిడ్డ డెంగ్యూ జ్వరంతో మరణపడక మీద వుండగా శాంతవర్ధన్ గారి ప్రార్ధన ద్వారా యేసయ్య ఆశ్చర్యకరంగా ఆ బిడ్డను స్వస్థపరచాడు.

ఇంతమందికి ప్రార్ధనలు చేయిస్తూ వారి జీవితాల్లో దైవశీస్సులు, అద్భుతాలు జరగడానికి దేవుడు నిన్ను వాడుకున్నాడు. కానీ నీపెళ్లియింకా జరగలేదే అని కొందరు విమర్శనాత్మకంగా నన్నడిగారు. ఆ విషయం దైవజనులు వాంతవర్ధన్ గారికి చెప్పగా వారు ప్రార్ధించారు. ప్రార్ధించిన వొక నెలలోనే నా వివాహం కుదిరింది. సమస్తఘనతా యేసయ్యకే చెల్లిస్తూ దైవజనులు శాంతవర్ధన్ గారిని మన స్ఫూర్తిగా ధన్యవాదాలు చెల్లిస్తున్నాను. దేవునికే స్తోత్రం

– కుమారి శకుంతల. చిన్నకాకాని

## 7.విషపూరిత పాము కాటు నుండి, మరణం నుండి విడుదల, M.Pharmacy లో Free Seat



దైవజనులు శాంతవర్ధన్ గారి ప్రార్ధన ద్వారా నాకు యేసయ్య GATE పరీక్షల్లో విజయాన్ని అనుగ్రహించారు. ఫలితంగా నాకుM.Pharmacy లో free seat లభ్యం అయింది. ప్రతి ఏడు రీ ఇంబర్స్‌మెంట్ స్కీం క్రింద 50వేల రూపాయలు ప్రభుత్వ నుండి పొందుకున్నాను. అందుకే నేను అద్భుత ఘడియ T.V. కార్యక్రమం నిమిత్తం 10 వేల రూపాయలు కానుక యిచ్చాను.

ఇటీవలే నడిచివెళ్తున్న నన్ను వొక విషపురుగు(సర్పం) కాటు వేసింది. గిల గిల కొట్టుకొంటున్న నన్ను ఆస్పత్రికి తరలించారు. అక్కడ వారు నాకు 14 ఇంజెక్షన్లు వేసినా ప్రయేజనం లేకుండా పోయింది. అఖస్మాత్తుగా మా అమ్మగారికి శాంతవర్ధన్ గారు జ్ఞపకం వచ్చివారికి ఫోన్ చేయగా వారు ప్రార్ధించి మి బిడ్డకేమి కాదు. దేవుడామెను స్వస్థపరచి కాపాడ్తున్నాడని చెప్పగానే నాలో ఎవరో ప్రాణం పోసినట్లు మృత్యు ముఖం లోనికి జారిపోతుందినట్లున్న నేను వెంటనే స్వస్థపడి లేచి కుర్చున్నాను.

అందుకే గుంటూర్ కొచ్చి All Nigh Prayerలో సాక్షమిచ్చి అద్భుతఘడియ T.V. కార్యక్రమాల కోసం మరొక 10వేల రూపాయలు కానుక చెల్లిస్తున్నాను. నన్ను మరణం నుండి తప్పించిన యేసయ్యకు కృతజ్ఞతలు. ప్రార్ధించిన దైవజనులు శాంతవర్ధన్ గారికి వందనాలు.


–కుమారి రీటా. జహీరాబాద్

గమనిక ; స్థళాభావం వలన మేము ఎల్లప్పుడూ చర్చిలో యివబడిన అనేకమైన బహిరంగ సాక్షాలను ముద్రించలేక పోతున్నదున విచారిస్తున్నాం – ఎడిటర్

# సత్యసాక్ష్యాలు

## దైవజనులు శాంతవర్ధన్‌గారు ప్రార్థించినప్పుడు యేసుప్రభువు తమకు చేసిన అద్భుతాలను గూర్చి ప్రజలిచ్చిన సాక్ష్యాలు

### 1. దైవజనుని మాటతో నెలకు 5వెల రూపాయల జీతం 50 వేల రూపాయలకు పెరిగిన వైనం



నా పేరు విశాల్.నాచిన్నతనాన్నే నాతండ్రి గతించారు. మేము అన్యులం .నన్ను ,నాతమ్ముని్న మాతల్లి ఎంతో కష్టపడి చదివించింది. ఒక రోజు నేను, మాకుటుంబం శాంతవర్ధన్‌గారి 'అద్భుతఘడియ' కార్యక్రమం చూసి ఆశ్చర్యచకితులమై పోయి ఆ రోజునుండి శాంతవర్ధన్ గారి అభిమానులమై పోయాము.తర్వాత వారిద్వారా దేవుని వాక్యం విని యేసయ్య బిడ్డలముగా మారి పోయాము. తండ్రిలేని నాకు ఆయన ఆత్మీయ తండ్రిగా నన్ను నడిపించారు.

నేను (Goa) గోవాలో Hotel management course succesful గా పాసయ్యనంటే అది వారి ప్రార్ధనల ఫలితమే! ప్రతి పరిక్ష వారితో ప్రార్ధన చేయించుకున్న తర్వాతే వ్రాసేవాన్ని .ర్యాంకులో పాసయ్యాను.

తర్వాత Hyderabad లో వైస్రాయ్ హోటల్లో ఉద్యోగం దొరికింది.చాలా తక్కువ జీతం. కేవలం 5వేల రాపాయలే వచ్చేవి. శాంతవర్ధన్ గారు హైదరాబాద్ వచ్చినప్పుడు నేనాయనను కలుసుకొని  నా వేతనాన్ని గూర్చిన నా అసంతృప్తిని గూర్చివారికి విన్నవించినప్పుడు వారుప్రార్ధించి సరేలే ! విశాల్ ! నీనెలజీతం 5వేలచివర దేవుడు యింకొక సున్నా కలిపి నీనెలజీతాన్నీ 50 వేలరూపాయలు చేస్తున్నాడు పో..... అయితే యిక్కడ కాదు అమెరికాలో!" అన్నారు. ఆ మాటవిని నేను చాలా దిగ్భ్రాంతి చెందాను. 'నాకు అమెరికా వీసా అసలు దొరుకుతుందా?' నేనక్కడికి ఎలా వెళ్లగలను?' అనే తలంపులతో ఉక్కిరి బిక్కిరైపోయాను.

కాని శాంతవర్ధన్ గారి మాటంటే మాటే ! అది ఖచ్చితంగా నెరవేరితీరుతుందని మా ప్రగాఢ నమ్మకం. అలాగే వొక నెలలోనే నాకు అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోని వోక పెద్ద హోటల్‌లో Contract  Basis మీద ఉద్యోగం దోరికింది. నెల జీతం సరిగ్గా 50వేల రూపాయలు. ఈ అద్భుతంతో మాతల్లిగారు క్రీస్తును విశ్వసించి బాప్తిస్మం తీసుకున్నారు. ఒక T.V.క్లబ్ ఎపిసోడ్ స్పాన్సర్ చేశారు.

Contract అయిపోగా నే యిటివలే ఇండియా కొచ్చేసి తిరిగి ఉద్యోగ సమస్య నెదుర్కొన్నాను. తిరిగి విదేశాలలో ఉద్యోగం కోసం ప్రయత్నాలు ప్రారంభించాను. ఏ మాత్రం నా ఫలితాలు సఫలీకృతం కాలేదు. మళ్లీ శాంతవర్ధన్‌గారికి ఫోన్ చేస్తే ఆయన, రేపు హైదరాబాద్ కొస్తున్నాను. Hotel యాత్రి నివాస్‌లో కలవమన్నారు. నేను మాకుటుంబ సభ్యులతో సహ ఆయననక్కడ కలిశాను. ఆయన ప్రార్ధించారు. తర్వాత యధాలాపంగా 'నీజీవితంలో యేసయ్య ఇన్ని అద్భుతాలు చేసినా నీవింకా భాప్తిస్మం పోందలేదా?' అని గట్టిగా అడిగారు. 'దేవుడు నా ఉద్యోగం సమస్య తీరిస్తే....' అంటునసిగాను. "ఉద్యోగందేముందయ్యా! నీకు అమెరికాలో కాకపోతే యూరప్‌లో దేవుడు ఉద్యోగం యివ్వగలడు." అన్నారాయన .అంతే ! 3రోజుల్లోనే నాకు యూరప్‌లో ఉద్యోగావకాశం వచ్చింది. అందుకే వెంటనే గుంటూరు కొచ్చి బాప్తిస్మం పొందివెళ్తాన్నాను. (ఆయనతో పాటు వూరికెనే వచ్చిన విశాల్‌బందువులు ఈఅద్భుతాలన్ని చూస్తూ అప్రతిభుడై ప్రభుని దైవత్వాన్ని గూర్చివొప్పింపబడి విశాల్‌తో పాటు బాప్తిస్మం కూడా పొందాడు.) దేవునికే ఘనత మహిమలు చెల్లిస్తూ ఎప్పటికప్పడు నాకోసం ప్రార్ధిస్తూ ప్రవచనలాంటి మాటలుపలికిన శాంతవర్ధన్‌గారికి వందనాలు చెల్లిస్తున్నాను.

– విశాల్. హైదరాబాద్.

### 2. రక్షింపబడి, వొక అన్యుని రక్షింపచేసు కొని వివాహమాడిన ముస్లిం వనిత



నేను ముస్లింగా జన్మించాను. అయితేయేసు ప్రభుని నా స్వరక్షకునిగా అంగీకరించాను. శాంతవర్ధన్‌గారిT.V. కార్యక్రవమాలు  నామిద విపరీతప్రభావాన్ని చూపాయ్. అందుకే నేను ఎల్షద్దాయ్‌చర్చికి క్రమంగా వెళ్లడం ప్రారంభించాను. మాతండ్రిగారు మృతిచెందారు. మాకుటుంబ ప్రతి అక్కర శాంతవర్ధన్‌గారికి చెప్పి ప్రార్ధనలు చేయించుకొని ప్రతి సమస్యలో ప్రభుని కృపవలన జయాన్ని పొందేదాన్ని. నావివాహవిషయంకూడా అంకుల్‌ను ప్రార్ధించమని చేప్పాను. త్వరలోనే వొక హిందువుగానున్నCo-Worker  నన్నుపెళ్లిచేసుకుంటానంటే ఆ విషయం అంకుల్‌కు చెబతే ముందు అతన్ని క్రమంగా ఎల్షద్దాయ్‌చర్చికి వచ్చి వాక్యం వినమన్నారు.వేరు వేరు మతాలకు చెందిన మనం వివాహం చేసుకున్నా ఎవరిమతాన్నివారు

## వధువు కావలెను

1. పాలిటెక్నిక్ పాసై పాస్టర్‌గా పని చేస్తున్న 29 సం.ల రాయలసీమ వ్యక్తికి(5’6”ఎత్తు) దేవుని, దేవుని పరిచర్యను ప్రేమించే వధువు కావలెను.(PRE-BADV)

2. M.C.A చదివిన 28సం.ల యువకునికి వధువు కావలెను(VIJ-YELLAN)

3. ఆస్ట్రేయాలో (B.Tech) M.S.చేసి అక్కడే ఉద్యోగం చేస్తున్న 32సం.ల(ఎత్తు5’8”) యువకునికి తగిన మంచి లేక సమానకోర్సు చేసిన క్రైస్తవ కుటుంబానికి చెందిన వధువు కావలెను.(KANAK-GNT)

4. B.Tech(I.T) M.S. ఆస్ట్రేలియాలో చేసి ప్రస్తుతం అమెరికాలోని California రాష్ట్రంలో నెలకు 3లక్షల రూపాయల వేతనంతో ఉద్యోగం చేస్తున్న (ఎత్తు5’10”) 28సం.ల క్రైస్తవ యువకునికి తగిన వధువు కావలెను.(RAJ-KURN)

5. P.G.Dept. లోLeecturer గా పనిచేస్తున్న 30 సం.రాల, 5 ఎత్తు గల (ఏకైక కుమారుడు) యువకునికి వధువు కావలెను.(KPK.GNT)

6. M.C.A.చదివి Sr.Associate(Wipro-HYD) గా Work చేస్తున్న 30 సం. రాల(5.11ఎత్తు) యువకునికి, వధువు కావలెను. ( PVT.MED)

## వరుడు కావలెను

1. 10వ తరగతి పాసై ప్రభుని ప్రేమించే కన్యకు వరుడు కావలెను.(SAR-ONG)

2. ఆస్ట్రేలియాలో M.S.(Science Mangement) చదివి అక్కడేవున్న 25సం.ల భక్తిగల విశ్వాసియైన యువతికి(ఎత్తు5’9”) భక్తిగల సముజ్జీయైన వరుడు కావలెను.(STEV-HYD)

3. B.Tech చదివిన 23సం.ల బ్రాహ్మణ క్రైస్తవ విశ్వాసికి తగిన వరుడు కావలెను.(RACH-KANCH)

4. ప్రబలమైన పరిచర్య చేస్తున్న Retd.Principal గారి కుమార్తె 29సం.ల B.Sc. B.ed చదివి టీచర్‌గా పనిచేస్తున్న విశ్వాసియైన యువతికి వరుడు కావలెను.(BUE-M.Nagar)

5. M.Tech చదివి జపాన్‌లో నిస్సాన్ కంపెనీలో పనిచేసి వచ్చిన 31సం.ల శ్వేతమేని ఛాయగల వధువుకు వరుడు కావలెను.(LAV-CHEN)

6. నెలకు 40వేల రూపాయలు సంపాదిస్తున్న 48ఏండ్ల కన్యకయైన మంచి విశ్వాసియైన క్రైస్తవ డాక్టర్ గారికి తగిన వరుడు కావలెను.(SHOF-GNT)

7. Master of Dental Surgery చేసిన సౌభాగ్యవంతుల కుటుంబానికి చెందిన 26సం.ల(ఎత్తు5’3”) క్రైస్తవ డాక్టర్‌యువతికి,M.B.B.S చదివిన వరుడు కావలెను. తలిదండ్రులిద్దరూ డాక్టర్లే, ఇండస్ట్రియలిస్ట్స్(PRAS-NEL)

8. నాయి బ్రాహ్మణ కుటుంబానికి చెందిB.Tech Discontinue చేసిన క్రైస్తవ విశ్వాయైన వధువుకు వరుడు కావలెను.(NAGA-GNT)

9. B.Sc చదివిన యాదవకుటుంబ క్రైస్తవ విశ్వాసియైన 27సం.ల వధువుకు వరుడు కావలెను.(PUNYE-GNT)

10. B.Tech చదివిన(ఎత్తు5’4”) చక్కని విశ్వాసియైన క్రైస్తవ యువతికి తగిన వరుడు కావలెను.(SANTHI-GNT)

11. BDS చేసి Dentist గా work చేస్తున్న 26 సం॥ ల భాగ్యవంతుల కుటుంబానికి చెందిన యువతికి తగిన వరుడు కావలెను. (SIN-NELL)

12.హైదరాబాద్‌లో MNC Company లో ఉద్యోగముచేయుచున్న M.Sc,B.Ed.,చేసిన 32 ఏండ్ల విశ్వాసియైన యువతికి తగిన వరుడు కావలెను (ELI MNC)

అనుసరిద్దామన్న ఆవ్యక్తి దైవవాక్యసత్యాన్ని గ్రహించి పూర్ణహృదయంతో యేసుప్రభుని అంగీకరించి బాప్తిస్మం పొందాడు.

శాంతవర్ధన్‌గారే తన చేతులమీద మావివాహ కార్యాన్ని జరిగించారు. క్రైస్తవ జీవితంలో ఎన్నో కష్టాలెదురయ్యాయ్. నా కాన్పు విషయంలో. మా పోషణ విషయంలో. నేను తీవ్రంగా జబ్బుపడినప్పుడు సైతం శాంతవర్ధన్‌గారి శక్తివంతమైన ప్రార్ధనల ద్వారా ప్రభువే మమ్ములను రక్షిస్తూ. కాపాడ్తూ అనేక అద్భుతాలు జరిపిస్తూ వస్తూన్నాడు. ఆయనకే మహిమ.

ఇటీవల నాభర్త ఉద్యోగ విషయంలో తీవ్రమైన ఉపద్రవం ఏర్పడి ఉద్యోగమే పోయేస్థితి వచ్చినప్పుడు మేము పరుగుపరుగున తిరిగి శాంతవర్ధన్‌గారి వద్దకు వచ్చి విషయంచెప్పగా వారు ప్రార్ధించి ఉద్యోగం ఊడిపోయ్ ప్రసక్తేలేదు. వెళ్లండి అన్నారు. అలాగే వారి నోటివాక్కు ఫలించి ఉద్యోగం నిలిచింది మేమేంచేసినా ప్రభుని ఋణంతీరదు. శాంతవర్ధన్‌గారు మాఆత్మీయతండ్రి. మాలాంటి వారెందరికో యిలా తన ప్రార్ధనల ద్వారా యింకా యింకా అనేక అద్భుతాలు జరిగ్గించులాగున దేవుడు వారిని పూర్ణ ఆయురారోగ్యాలతో నింపాలని మేంఅనుదినం వారికోసం ప్రభుని వేడుకుంటున్నాం.

- శ్రీమతి ఖైరున్నిసా బేగం.గుంటూరు.

## 3. కీస్తునందలి విశ్వాసాన్ని బట్టి ఇంటినుండి గెంటి వేయబడినా క్రీస్తుని విడిచిపెట్టని నూరి బేగం



T.V.ద్వారా నేడు దైవసందేశాలు ఎన్నో అడ్డుగొడలు చీల్చుకోని అన్ని గృహలలోనికి దేవుని వాక్యం చొచ్చుకొని పోతోంది. నేను ముస్లిం కుటుంబంలో పుట్టినప్పటికీ ఆశ్చర్యకరంగా యేసుప్రభువు నన్ను పట్టుకున్నాడు. మాతల్లిగారు మాత్రమే నాపక్షాన నిలిచారు. నేనుక్రీస్తును స్వరక్షకునిగా అంగీకరించినందున బట్టి నాతల్లిగారితో సహా ఇంటినుండి గెంటివేయబడ్డాను. ఆ విషయం శాంతవర్ధన్‌గారికి ఫోన్ చేసిచెప్పగా నీవు మాదగ్గరికొచ్చేయ్. మిమ్మును పోషించే పూచినాది. అనిచెప్పారు.కానీ నేను వారికి భారంగా వుండకూడదని 3సంవత్సరాలు కిరాణకొట్టులో పనిచేసి మా తల్లిని పోషించుకొంటువచ్చాను. నేను దేవుని వాక్యం కొరకు ఎంతోతృష్ణగొని పలు సంఘాలు తిరిగాను. ఎన్నో పెంతెకోస్తు సంఘాలు, మిషన్ సంఘాలు తిరిగినా నా ఆత్మకు సంతృప్తి కలగలేదు. చివరికి ఎల్షద్దాయ్ చర్చికివచ్చి శాంతవర్ధన్‌గారి ఉపదేశాలు విన్న తర్వాత నాఆత్మకెంతో సంతృప్తికలిగింది. ఇక్కడికెప్పుడొచ్చిన నేను ఆత్మపరవశతను, పరిశుద్ధాత్మ ప్రభావన్ని పొందుకుంటున్నాను. ఇక్కడ ప్రార్ధననూనె తీసుకొని వెళ్లి యితరులకు నేను ఆ స్వస్థతాతైలాన్ని రాసియేసు నామంలో ప్రార్ధించినప్పుడు అనేక అద్భుతాలు జరుగుతున్నాయ్. దేవుని కృపవలన మంచి విశ్వాసితో నావివాహం జరిగింది. మాకుటుంబ సభ్యులందరి రక్షణ నిమిత్తం పట్టువదలక ప్రార్ధిస్తున్నాను. మాఅక్కకు దయ్యంపడితే.విధిలేక అ దినం మాబావగారు నన్ను పిలిపించి ప్రార్ధన చేయించగా అద్భుతంగా యేసయ్య ఆమెను స్వస్థపరచాడు. ఇటీవల విపరీతమైన విషజ్వరంతో తల్లడిల్లి పోయాను. ప్రభువే నన్ను ముట్టి స్వస్థపరచాడు. ఎల్షద్దాయ్ చర్చిలో జరిగే ఆల్‌నైట్ ప్రేయర్స్‌కి దేవుడు నాకు సంతానమిస్తాడనే దృఢనమ్మకతో వస్తున్నాను. దేవుడు నాకు కుమారుడనుగ్రహిస్తాడని ముందేనమ్మి అతనికి 'సంగీత్ వర్ధన్' అనే పేరు ప్రకటిస్తూ కానుక చెల్లిస్తున్నాను.

-శ్రీమతి నూరిగ్రేస్.విజయవాడ.

## 4.నాలుగేండ్ల క్రితం తప్పిపోయిన నా 20 ఏండ్ల కుమార్తై దొరకాలంటే ముంబై నుండి గుంటూరుకు ఎల్షద్దాయ్ చర్చిలో జరిగే ప్రార్ధనలకు రావల్సిందేనా?



నాలుగేండ్ల క్రితం నా ఇంట్లో నుండి తటాలున అదృశ్యమైపోయిన నా 20 ఏండ్ల కుమార్తైకోసం నేనెంతో విలపించాను. C.I.D.C.B.I.మోదలైన పోలీసులకు Report యిచ్చి ఎంతో వెతికించినా, పత్రికా ప్రకటనలు T.V. Ads ఎంతగానో యిచ్చి మేముకుడా రాత్రింబగళ్లూ వెదకినా నాకుమార్తై నాకు దోరకలేదు. ఎవరోకిడ్నాప్ చేసితీసికెళ్లి చంపేశారో లేక బంధకాల్లో పెట్టారో అని ప్రతి రాత్రి కుమిలి కుమిలి ఏడుస్తూనే 4 సంవత్సరాలు గడిపేశాను. అయితే ఈ సంవత్సరం అఖస్మాత్తుగా శాంతవర్ధన్ గారిని గూర్చివిన్నాను. నేను అన్యురాలిని. కానీ.వారి T.V. కార్యక్రమం.

వారి దైవ సందేశంలో ఏదోవొక మహా దైవశక్తి నన్ను ఆకట్టుకోవడంతో ముంబైనుండి బయల్దేరి వచ్చి వారికి నాకుమార్తె విషయం చెప్పగా వారు ప్రార్థించి, నీవింకా 6సార్లు Guntur కు All Nigh Prayersకు వస్తే తప్పక నీ కుమార్తె వస్తుంది. ఆమె సజీవంగానే వుంది. దేవుడు నీ గర్భఫల మంతటినీ ( నీకుమారున్ని కూడా) దీవిస్తారని వారుచెప్పారు.

నాగుండె గుభేలుమంది. దగ్గర ప్రాంతం కాదుగదా? ముంబైనుండి గుంటూరుకు రావాలంటే ఎంతో వ్యయ ప్రయాస. కొన్ని సార్లు ట్రైన్‌లో రిజర్వేషన్ కూడా దొరకదు కదా! అనుకున్నాను.

శాంతవర్ధన్ గారు వెంటనే నా హృదయాలోచన పసిగట్టి నాకళ్లలోనికి సూటిగాచుస్తూ ' నీ కుతురు నీ ఇంటికి తిరిగి రావాలంటే రా! లేకపోతే లేదు' అని ఖండితంగా కొంత కఠినంగా గద్దింపు పూర్వకంగా మాట్లాడారు.

నేను వొక All Nigh Prayerలో పాల్గొన్నవెంటనే వొక గొప్ప అద్భుతం ముంబైలో చూశాను. నేను ముంబైతిరిగి వెళ్లగానే కేవలం డిగ్రి చదివిన నాకుమారునికి Central Goverment లో parmannet job లభ్యమైంది. కొన్నిలక్షల రూపాయలు లంచమిస్తే తప్ప అటువంటి ఉద్యోగం ఎంత మాత్రం లభ్యంకాదు. నేను చాలా ఆశ్చర్యపోయాను.All Nigh Prayer కు పోతే. దైవజనుని మాటవింటే తప్పక 4 ఏండ్లనుండి కనబడకుండా ఎంతమాత్రం ఆచూకి తెలియని నా యవ్వనబిడ్డ ఆచూకి తెలుస్తుందనే ఆశతో. విశ్వాసంతో రెండవ సారిAll Night Prayerకు ముంబైనుండీ Gunturకు వచ్చాను ఆశ్చర్యం! మహాద్భుతం! ఇక్కడికి నేనురావడం, 4 ఏండ్ల క్రితం తప్పిపోయిన నా కుమార్తె నాఇంటికి ఫోన్‌చేసి. ఇంటికి వచ్చేశానని ఇక్కడ చర్చిలో వున్న నాకిప్పుడే ఫోన్ చేసి చెప్పడం జరిగింది.ఆహా యేసయ్య ఎంతగొప్ప దేవుడు. ఆయన ఏర్పరచుకున్న దైవజనుడు శాంతవర్ధన్ గారి దేవోక్తులు, ప్రార్థనలు ఏంతో బలమైనవి. దీనినిబట్టీ యేసయ్య శక్తిని కనుగొని ఆయన నామాన్నె నమ్ముకొంటున్నాను. ఇక ఎంతమాత్రం అన్యురాలిగా వుండి యితర దేవతలను దేవుండ్లనబడిన వారిని పూజించను.

– శ్రీమతి పద్మ . ముంబై

## 5.దేవుడు నన్నెలా అన్యులకు ఆశీర్వాదకరంగా వాడుకుంటాడు? ఇది సాధ్యమా?



నా పేరు శశికళ. నేను బాంబే(ముంబై) నుండి వచ్చాను. దైవజనులు శాంతవర్ధన్ గారినిT.V.కార్యక్రమాలద్వారా. వారు నిర్వహించే సభల ద్వారా లక్షలాదిమందిని దేవుడు దీవిస్తున్నాడని విని నేను నా వివాహం కొరకు వారితో ప్రార్థన చేయించుకుందామని ముంబైనుండి గుంటూర్ ఆల్‌నైట్ ప్రేయర్‌కు వచ్చాను. శాంతవర్ధన్ గారు నాఅక్కర కోసం ప్రార్థించి మొత్తం 7సార్లు All Nigh Prayers రమ్మన్నారు వారు. నాకేదైన దేవుని ఆశీర్వాదం నిమిత్తం వాగ్దాన మిమ్మని వారినడిగాను.నిజమైన ఆశీర్వాదము యితరులకు ఆశీర్వాదకరంగా దేవుని చేతులలో వాడబడడమేనని, నన్ను దేవుడు అన్యజనులకు ఆశీర్వాదకరంగా వాడుకుంటాడని గలతి పత్రికలో వొక వాగ్దానమిచ్చి వాటితో పాటు కొన్ని పుస్తకాలిచ్చి పంపారు. నాకు చాలా ఆశ్చర్యమనిపించింది.

దేవుడు నన్ను అన్యజనులకు ఆశీర్వాదకరంగా ఎలా వాడుకోగలడు.? నేనసలు చర్చికే క్రమంగావెళ్లనే అనుకున్నాను. నేను Beautician Shop లో పనిచేస్తున్నాను. నా Customers లో90శాతంమంది పెద్ద పెద్ద ధనిక కుటుంబాలకు చెందిన అన్యులే. ఏంటి 4రోజులనుండి నీవు ముంబైలో లేవు? అని అడిగారు వారు. దానికి నేను Guntur కు వెళ్లిన సంగతిని, దైవజనులు శాంతవర్ధన్ గారిని గూర్చి ఎల్షద్దాయ్ చర్చిలో నేను విన్న సాక్షాలను గూర్చిచెప్పి అక్కడనుండి తెచ్చిన పుస్తకాలు చూపి Shopలో Bible పెట్టాను. అనేకమంది అన్యులు ప్రభావితులై Shopలోనే Bible చదవడంBible పుస్తకాలు చదవడం శాంతవర్ధన్ గారికి Direct గా ఫోన్ చేసి వారితో ప్రార్థనలు చేయించుకోవడం చేస్తున్నారు. ప్రవక్త మాట నెరవేరింది.

–కుమారి శశి. ముంబై

## 6.అద్భుత సంతాన, వివాహ దీవెన

శ్రీమతి నర్సమ్మ అన్యురాలు. అనేక సంవత్సరాలు సంతానం లేక జీవితం విసిగి వేసారి పోయింది. చివరకు శాంతవర్ధన్ గారితో ప్రార్థన చేయించుకొని వొక కుమారున్ని కన్నది. తత్ఫలితంగా రక్షించబడి కుటుంబమంతా బాప్తీస్మం పొంది ఎల్షద్దాయ్ చర్చి సభ్యులయ్యారు. శ్రీమతి పార్వతి అనేక సంవత్సరాలు సాతానుచే పీడింపబడింది. ఆమె అన్యురాలు. శాంతవర్ధన్ గారి ప్రార్థన ద్వారా ఆమె సంపూర్ణంగా సాతాను పీడననుండి విడిపింపబడి బిడ్డలను కన్నది. ఆమె చక్కని కుమార్తెకు నర్సమ్మ కుమారునికి యిటీవలె పరిశుద్ధవివాహం జరిగింది. ఆ అద్భుత వివాహాన్ని దైవజనులు శాంతవర్ధన్ గారే జరిపించగా ఎల్షద్దాయ్ చర్చి పాస్టర్ శ్రీ.తాడిగిరి విజయబాబు గారు వారికి సహకరించి సందేశమిచ్చారు.

– ఈశ్వర్(మా విలేకరి)

(వీరి పెళ్లి ఫోటోలు కవర్ పేజీ పై చూడండి)

## ముఖ్య గమనిక

### అద్భుతఘడియ సంవత్సరచందా

కొన్ని వేల మంది నేటి వరకూ ఈ పత్రికను ఉచితంగా పొందుతూనే వచ్చారు. సంవత్సర చందా రూ. 200/–లు తక్షణం చెల్లించమని కొంతమందికి ఉత్తరాలు కూడా వ్రాశాము. ఈ విన్నపం చదివిన వెంటనే పత్రిక సంవత్సర చందా రూ. 200/–లు M.O. పంపించమనవి. లేకుంటే యిదే మీరు అందుకునే ఆఖరి పత్రిక అవుతుంది. – ఎడిటర్

### Good News Messengers పరిచర్యలకోసం మీ విరాళాలు

మీ చెక్కులు, డ్రాఫ్టులు Good News Messengers పేరు మీద క్రింది అడ్రసుకు పంపండి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,

**ఎల్షద్దాయ్‌చర్చి, 222 కన్నావారితోట 4వ లైన్, గుంటూరు – 522 004.**

### మీరు దీవించబడి, లక్షలాదిమందికి ఆశీర్వాదకారకులుగా వుండేమార్గాలు

★ రూ. 10 వేలు పంపివొక అద్భుతఘడియ T.V. కార్యక్రమాన్ని sponsor చేయండి. మీ కుటుంబం ఫోటో పంపితే అది కూడా కార్యక్రమంలో చూపడం జరుగుతుంది.

దీనివలన మీరు, మీ బిడ్డలు, మీ బిడ్డల బిడ్డలు దైవాశీస్సులు పొందడమే కాకుండా ఈ T.V. కార్యక్రమాల ద్వారా రక్షింపబడి, ఉజ్జీవింపబడే లక్షలాది మందికి మీరు ఆశీర్వాద కారకులుగా వుంటారు.

★ మన అద్భుతఘఢియ young partners plan (యువతా పథకం) లో మీ బిడ్డలను చేర్చి పరిచర్య నిమిత్తం 2 వేల రూపాయలను (రెండు కంతులలో సైతం కట్టవచ్చు) పంపి మీ బిడ్డల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోండి. ఆ బిడ్డల 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, పుట్టినతేది, చదువు యితర వివరాలు మాకు వ్రాసి పంపండి.

★ Good News Messengers వారి House of Hope అనాధశరణాలయంలోని వొక బిడ్డను నెల, నెలా రూ. 600/- లు పంపడం ద్వారా పోషించండి.

★ అనంతపూర్ జిల్లా లేపాక్షివద్దగల కంచిక సముద్రం వద్ద నిరుపేద విధవరాలు యిచ్చిన స్థలంలో ఎల్షద్దాయ్ చర్చి భవన నిర్మాణం కై విస్తారమైన కానుకలు పంపండి. దేవుడు మీకు ఇల్లు కట్టిస్తాడు.

★ అద్భుతఘడియ T.V. క్లబ్ మెంబర్లుగా చేరి నెల నెలా రూ.100/–లు, రూ.200/–లు, రూ.500/–లు, ..... యిలా దేవుడు మిమ్మును ఆశీర్వదించి ప్రేరేపించిన కొలది పంపి సేవకు సహకరించి దైవాశీస్సులు పొందండి.

## ముఖ్య గమనిక

### మలేషియా–సింగపూర్ దేశాలలో బంధుమిత్రులు గలవారికి ముఖ్య గమనిక

దైవజనులు డా. M.S. శాంతవర్ధన్ గారు వారి బృందం 2010 ఆగస్ట్ 16వ తేది నుండి 30వ తేది వరకు మలేషియ,సింగపూర్ దేశాలను సందర్శిస్తారు. కాబట్టి ఆ దేశాలలో బందుమిత్రులు గలవారు వారి వివరాలను శాంతవర్ధన్ గారికి తెలియజేసై వారు ఆదేశాలలో వున్నవారిని దర్శించి ప్రార్థించగలరు. వెంటనే వారి వివరాలు మాకుతెల్పండి.


Dr.M.S.Santha Vardhan
Kannavari Thota 4th line
Guntur-522004

09848113886
E-mail
santhavaradhan@yahoo.com

Good News Messengers
P.Box-306
Guntur-522004
A.P


### హాస్య వల్లరి

పాస్టర్;– అమ్మా నీభర్త నీకు శిరస్సు.నీవన్ని విషయల్లో నీ(భర్తకు) తలకు లోబడాలి

అమ్మాయి;– నా భర్త నాకు తల అయినా మెడను నేనేగదా? మెడ ఎలా తిప్పితే తల అటువేపు తిరాగాలి,అంతే! నేనే నడిపినట్లే ఆయన నడవాలి.



బిషప్ డా॥ M.S.శాంతవర్ధన్ గారు

# శక్తిచేతకాదు బలము చేతకాదు

"శక్తి చేతనైనను బలముచేతనైనను కాక నా ఆత్మ చేతనే ఈ పని జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను." - జెకర్యా *4:7.*

## అనుభవ సాక్ష్యాలతో కూడిన దైవసందేశం

.................

## ( భార్య భర్తల సంబంధాలు)

అమెరికాలోని చికాగో రాష్ట్రంలో జరిగిన వొక పెద్ద (Conference) సభలో నేను దేవుని వాక్యం ప్రకటించింతర్వాత రిజిష్టర్డ్ నర్స్‌గా పనిచేస్తున్న వొక సహోదరి నా వద్దకు వచ్చింది. తన కోసం ప్రార్ధన చేయమని కోరింది. దేని కోసమని అడిగాను.భర్తతో విడాకులు తీసుకోవాలనుంది. త్వరలోనే ఆ కార్యం నెరవేరునట్లు ప్రార్ధించండి, అని నన్నడిగింది. నేను నిర్ఘాంతపోయాను. ఆమె నన్ను విడాకులిప్పించే జడ్జి అనుకుంటోందా? నేను పెళ్లిళ్లు జరిగించే Mariage Registar ని! ఎన్నో పెళ్లిళ్లు జరిగించి పెండ్లి ప్రసంగాలు చేసిన వ్యక్తిని. నెమ్మదిగా నన్ను నేను సంబాళించుకొని ఎందుకు తన భర్తకు ఆమె విడాకు ఇవ్వాలనుకుంటోందో చెప్పమని అడిగాను.

'మా ఇంటికి వచ్చి ఈరాత్రి మా ఇంట్లోవుండండి. మీకే తెలుస్తుంది' అని నన్నామె తన ఇంటికి ఆహ్వానించింది. నేను సమ్మతించి ఆ రాత్రి వాళ్లింటికెళ్లాను. ఆమె ఇద్దరు చిన్న పిల్లలు వేరొక గదిలోపడుకున్నారు. అమెరికాలో ఎంతచిన్న పిల్లలనైనా పెద్దలు తమవద్ద పడుకోబెట్టుకోరు. తలిదండ్రులు చాలా చిన్న వయసునుండే తమకు దూరంగా వేరే గదిలో పడుకోవడానికే పిల్లలను తర్ఫీదు చేస్తారు.నా కొక ప్రత్యేక గది యిస్తే అందులో ఆదమరచి పడుకొని నిద్రపోయాను. విదేశాలలో వుంటే నేను ప్రతిరోజు బిజీగానే వుంటాను. ఇండియాలో అయినా ఈనాటికి అంతే అనుకోండి. అయితే కాన్ఫరెన్సుల్లో పాల్గొన్నప్పుడు బోధించేది వొక గంటైనా పర్సనల్ కౌన్సెలింగ్‌లో చాలా సమయం గడిచిపోతుంది. (మన తెలుగు వారిలో ఎక్కువమంది బోధకంటే మిగిలినActvities పట్ల ఎక్కువ ఆసక్తి చూపేవారప్పట్లో) వారమంతా చచ్చిచెడి పనిచేసి శనివారమంతా స్వయంగా బట్టలుతుక్కొని (అక్కడ ఇండియాలో మాదిరి పనివారు దొరకరు. ఎవరి పనులు వారు చేసుకోవల్సిందే.Washing Machine లో బట్టలతుక్కోని,Dish Washer లో అంట్లుకడుక్కొని, బజారుకెళ్లి వారానికి సరిపడ్డా సరుకులు కొనుక్కొని,Car washing చేసుకొని శనివారం సాయంత్రం తెలుగువాళ్ల Social gathering కోసం(pot luck dinner) కొన్ని మన ఆంధ్రావంటలు వండుకొని వారాంత Meeting లేక నెలలో వొక రోజు Meeting కు వచ్చే వారికి గంటలు గంటలు బోధలు వినే వోపిక ఎక్కడుంటుంది? వారిని ఎంత మాత్రం నిందించలేం, పుంటికూర పప్పు బాగా చేశారని, గుంటూరు గోంగూర మాంసం Top top గా వుందని Chicken 65 నోరు రూరిస్తోందని మాట్లాడుకుంటు వంటలను, వంటలను చేసిన వారిని ప్రశంసిస్తూ, ఎవరిదైనా ఆనెలలో Birthday వుంటే Celebrate చేస్తూ పండుగ వాతావరణంలో ఎంతో సంతోషదాయకంగా గడుపుతారు. మనం కూడా విదేశీగడ్డమీద ఆంధ్రా వాతావరణంలో వారిచ్చేమంచి ఆతిధ్యంతో ఉక్కిరి బిక్కిరి అయిపోతుంటాం. వారు ఇండియానుండి వచ్చే దైవజనులను ఎంతగానో ప్రేమించి సత్కరిస్తారు. ఇక ప్రత్యేక Revival Meetings లో, Conferencs కొంచెం ఎక్కువగా వాక్యం చెప్పే అవకాశం వుంటుంది.

సరే! నన్ను వారింటికి ఆహ్వానించి ఆతిధ్యమించిన సహోదరి ఇంట్లో గాఢనిద్రలో వుండగా మధ్యరాత్రి వేళ పెద్ద శబ్దాలు, ఏడ్పులు వినిపించే సరికి ఉలిక్కిపడి లేచి మేడపై నాగదిలో నుండి బయటికి వచ్చిచూశాను. ఆ ఇంటియజమాని అర్ధరాత్రి Duty దిగి వచ్చి (అతడు 2 షిఫ్టులు పని వేరు వేరుచోట్ల చేస్తున్నందున ఉదయం వేళ కూడా అతన్ని నేను చూడలేదు) పెద్ద పెద్ద కేకలు వేస్తున్నాడు క్రింద డ్రాయింగ్ రూంలో, ఎదురుగా భార్య నిలబడివుంది. తమ గదిలోనుండి పిల్లలిద్దరు బయటికి వచ్చి గడ గడా వణకిపోతు " Daddy! Dont Hurt Mummy" నాన్నా! అమ్మకు హాని చేయవద్దు, కొట్టొద్దు, తిట్టొద్దు అని గట్టిగా ఏడుస్తూ అరుస్తున్నారు. నా నిద్ర ఎగిరి పోయింది.

అతడు బాగా త్రాగినట్లున్నాడు. ఆమె మిద రౌద్రంతో బూతులు తిడ్తూ సోఫాలో నుండిలేచి ఎగబడి కొట్టబోతున్నప్పుడల్లా ఆమె టెలిఫోన్ దగ్గరికి పరిగెత్తి " సూడూ! ఇంకా ఎక్కువగా లొల్లి చేస్తే 911 ను పిలుస్తా" అని

బెదిరిస్తుండగా అతడు ముందుకు రాలేక సోఫాలోనే కూలబడిపోతున్నాడు.

" ఏయ్ నీ Paychque నాకియ్యక పోతే నేనేంచేస్తానో చూదునిన్ను. అడ్డంగా నరికేస్తా" అంటున్నాడు. 'నేనెందుకియ్యాలి. నీవు సంపాదించుకొంటున్నావ్ గదా?! నీ సంపాదనంతా తాగుడుకు తగలేస్తున్నావ్. Bills కట్టేది ఎవరు? మి జేజినాన్నోచ్చి కడ్తున్నాడా ఇక్కడ?' అని అరుస్తోంది. అతడు మరొక బూతుప్రయోగం చేస్తూ "నీ వెన్ని బిల్లులు కడ్తున్నావో నాకు తెలుసు, అంతా దోచి నీ తండ్రికి తమ్ముళ్లకు ఇండియాకు పంపుతున్నావ్. నీ చెల్లెళ్ల పెళ్లిళ్లు కూడా చేశావ్. నాకు తెలీదా? మి తండ్రిని పిలిపించావ్. నీ తమ్ముళ్లనూ యిక్కడికే పిలిపించి కొలువిప్పించడానికే నీవు american Citizrnship తీసుకున్నావ్. వేషాలేయకుండా ఈవారం నీడబ్బు నా కివ్వలేకుంటే......." అని మళ్లీ బూతుల వర్షం కురిపించడం ప్రారంభించాడు.

నేనులోలోపలే ప్రార్థించడం ప్రారంభించాను. సాతాన్ను యేసునామంలో గద్దిస్తూ ప్రార్థన చేయడం ప్రారంభిచాను. ఎందుకంటే మనం మనుష్యులతో కాదు పోరాడేది. వారిలో వుండి వారిని నడిపిస్తున ఆకాశమండల అంధకారశక్తులు, దయ్యాలతోనే పోరాడ్తున్నాం. ఆ విషయాన్ని గ్రహించి మనం (సాతాన్ను గద్దిస్తూ) ప్రార్థించాలి. అప్పుడు ఆ దయ్యపు శక్తులు వారినొదిలిపోయి వారు స్పృహలోనికి వస్తారు.

ఏమైందో ఏమో! సడన్‌గా అతిపెద్ద వర్షం ఆగిపోయినట్లైంది. పిల్లలు తమ గదిలోనికి వెళ్లిపోయారు. ఆమెకూడా తన గదిలోనికి వెళ్లిపోయింది. అతడు సోఫాలోనే పడుకున్నాడు. మళ్లీ తెల్లవారు ఝామున నేను లేచి నాగదిలో నుండి బయటికి వచ్చి మేడపై నుండి క్రింది హాల్లోనికి చూస్తే సోఫా ఖాళీగావుంది. ఎంతకొట్టుకొని చచ్చే దంపతులైనా వారు దేవుడు నిర్దేశించిన పరస్పర శారీరిక ధర్మాన్ని సరిగా నెరవేర్చి ఏకమైనప్పుడు వారి మధ్య తగాదాలు, కలతలు(తాత్కాలికంగా నైనాసరే) కొంత సద్దుమణుగుతాయ్.

ఉదయం నిద్రలేచే సరికి అంతా ప్రశాంతంగా వుంది. ఆ ఇంటి యజమాని నాతో సవ్యంగానే వ్యవహరించాడు. ఇంకో గదిలో నక్కివున్న ఆ సహోదరి తండ్రి నన్ను తర్వాత కలిసి తన అల్లుని మిద అనేక ఆరోపణలు చేశాడు. తర్వాత రహస్యంగా ఆ సహోదరిని వొక విషయం అడిగాను. మీHUBBY మీద విరుచుకు పడబోయేటప్పుడు మీరు Telephone వద్దకు వెళ్తే ఆయన Sudden గా B.P. దిగిపోయినట్లూ వెనుకడుగేసి సోఫాలో కూలబడి పోయేవాడెందుకు? ఆ Telephone లో ఏముంది? అని అడిగాను.ఆమె నవ్వి ' ఏంలేదు బ్రదర్. Phone లో 911 నంబర్ నొక్కగానే 5 నిమిషాల్లోనే చుట్టు ప్రక్కన కార్లలో గస్తీతిరుగుతున్న పోలీసులు వచ్చి వాలిపోతారు. వచ్చి ఇతగాడ్ని పోలీస్ స్టేషన్‌కు తీసికెళ్లి చితకబాదుతారు ' అని చెప్పింది.'అరె! ఇండియాలో వలె పోలీసులు యిక్కడ కూడా కొడ్తారా?' అని అమాయకంగా అడిగాను. ఇది 20 ఏళ్ల క్రితం నాటి మాట, 'పోలీసులు ఎక్కడైనా వొకటే, వొక వేళ యిక్కడ వేరే సైంటిఫిక్ పద్ధతుల్లో కొడ్తారేమో తెలియదు కానీ యిక్కడ పోలీసుల్లో లంచాలు తీసుకొని నిందితులకు నేరస్తులను అతి సులువుగా వదిలేయడమనే ప్రసక్తే వుండదు. ఇలాగే ఆంధ్రాకు చెందిన అమ్మాయిని Sadist అయిన ఆమె భర్త బాగా త్రాగుబోతై విసిగిస్తూ హింసిస్తూ యిక్కడి మైనారిటీ తీరని తెల్లవారి అమ్మాయిని తలిదండ్రుల Permission లేకుండా బయటికి Dating కని తీసికెళ్లి ఏదో చేయబోతే వాన్ని పట్టుకొని జైల్లో వేశారు. Bail కూడా యివ్వలేదు. ఆమె ఎంతో డబ్బులాయర్లకు ఖర్చుపెట్టినా అతడు చట్టంనుండి తప్పించుకోలేక యిప్పటికీ జైల్లోనే మ్రగ్గుతున్నాడు. చివరికామె ఇండియాకెళ్లి తన కుమారుని పుట్టింట్లో వదలి యింకొకర్ని పెళ్లి చేసుకొని వచ్చింది' అని చెప్పింది. ఇవన్ని వింటుంటే నాకు మతి పోయినట్లునిపించింది.

ఆ కుటుంబట కోసం నేనెంతగానో ప్రార్థించాను, ఆ కుటుంబాన్ని గూర్చి ఆత్మలో విశ్లేషణచేస్తే వారిమద్య గొడవకు కారణం ప్రదానంగా డబ్బే అని అర్ధమైంది. ఆమె రిజిష్టర్డ్‌నర్స్. అంటే డాక్టర్ల తరాత్వ నర్సులే ఎక్కువ డబ్బు సంపాదిస్తారు అమెరికాలో. పైగా సెలవుదినాల్లో పని చేస్తే డబుల్ Salary వస్తుంది వారికి. ఒకే సారి రెండు మూడు చోట్ల పనులు చేసుకునే వీలుకూడా వుంది అమెరికాలో, చదువుకుంటూ ఉద్యోగం చేసుకునే అవకాశాలు మెండు, ఎవరు ఎప్పుడైనా ఏ చదువైనా చదవొచ్చు. ఆర్ట్స్ సూడెంట్ Science పై మోజు పెంచుకొని సత్తావుంటే డాక్టర్ కోర్సు చదివి డాక్టర్ కావచ్చు.

అమెరికా నిజంగా అప్పట్లో భూతల స్వర్గమే. Dignity of labour ఎక్కువ, అంటే చిన్న నీచమైన పని (అంటే ఇల్లు వూడ్చిశుభ్రం చేసేవారని- Janator) గొప్పవారని అక్కడ వుండదు.అందరూ సమానమే. హోటల్‌లో బట్లర్‌గా ( Sarver) పనిచేసేవాడు, వొక Industry లో కూలిగా( Labour) గా పనిచేసేవాడు సైతం యజమానుని "Hallow Mr.John"

అని నిర్భయంగా, నిర్భీతిగా పేరు పెట్టిపిలుస్తారు. అంతెందుకు! చిన్న పిల్లలు సైతం తమ తండ్రిని Mr.David అని పేరుపెట్టే పిలుస్తారు. చాలా వింతగా వుంటుంది ఆ ప్రపంచం, ప్రపంచంలో ఎక్కడ ఏఉపద్రవం సంభవించినా అమెరికా, వారికి సహాయపడడంలో ముందుండేది, ఇప్పుడు world Head constable గా చెడ్డ పేరు తెచ్చుకుంటోంది. ఇష్టమున్నా, లేకపోయినా అమెరికాను వొక Scientifically more developed super power గా వొప్పుకోక తప్పని పరిస్థితి యిప్పుడు. వారి నైతిక ప్రమాణాలు పడిపోవడం కారణంగానే దేవుడు వారి ఆర్థిక అథోగతికి అనుమతించి వారి అహన్ని దెబ్బతీశాడని చెప్పక తప్పదు. తర్వాత ప్రతి సంవత్సరం ఆకుటుంబాన్ని దర్శించి ప్రార్థించే వాన్ని 'నీ డబ్బు' 'నా డబ్బు' 'మన గబ్బు' అని పోట్లాడుకోకుండా వచ్చిన డబ్బుని ప్రభుని పాదాలచెంత పెట్టి యిద్దరూ ప్రార్థించి పనులు చేయండని చెప్పాను. ఈ రోజు వారు సంతోషగా ప్రతి సంవత్సరం ఇండియాకొచ్చి గొప్ప సేవ చేస్తున్నారు. ఆమె తండ్రి ఆధ్వర్యంలో ఆమె సోదరీసోదరులు అమెరికాకు వచ్చి అక్కడ వర్ధిల్లుతున్నారు.

వొక సారి Washingtion D.C.లో నన్ను Receive చేసుకోవడానికి వొక తెలుగు కుర్రవాడు Airport కొచ్చాడు. అతని మేనమామకు 3 కుమార్తెలు, ఆ ముగ్గురూ Registerad నర్సులే. నేను మొదట్లో పేర్కొన్న కుటుంబంలోని నర్సుగారు చాలా ధనవంతురాలు. భర్త పెట్రోల్‌బంకు దగ్గర చిన్న చిన్న చిల్లర పనులు చేసుకొని జీవించేవాడు.ఆమెతనPay chque తెచ్చి తన కివ్వదని అతనికి కోపం, తన వేతనమంతా ఇండియాలోని ఆమె తలిదండ్రులకు పంపుతోందని అనుమానం, అక్కడ ఉద్యోగాలు చేసే ఆడ పిల్లలకు ఇండియాలో వుండే తలిదండ్రులపైన వారి యితర పిల్లలమీద ప్రేమ, సానుభూతి వుండడం సహజం. వారు తమనెంతగా ప్రేమించి చదివించి అమెరికాకు పంపారో గుర్తుంచుకొని వారికి సహాయంచేస్తూనే వుంటారు. కానీ ఇండియాలో పరిస్థితి వేరు. ఒకమ్మాయికి పెళ్లై భర్తతో వెళ్లి పోగానే ఆమె ప్రాణాత్మశరీరాలు, నెల జీతంతో సహ భర్త పరమైపోతాయ్. ఆమె తలిదండ్రులకు సహాయంచేసే ప్రసక్తే వుండదు. ఆమె తలిదండ్రులు వచ్చి కొన్ని రోజులు (వొకటి రెండు రోజులు మినహా) ఆమె ఇంట్లో గడపగలిగే అవకాశాలు లనేక గృహల్లో వుండవు, భర్త చితకబాది అధిక కట్నం తీసుకురమ్మని పుట్టింటికి తరిమేస్తేనే ఆమెకు పుట్టింటికి వెళ్లే అవకాశం దొరుకుతుంది, (అందరూ యిలాగే వుంటారని నేను చెప్పడం లేదు), పుట్టింట్లో తమ బిడ్డను ఎక్కువ రోజులుంచు కొవడానికూడా తలిదండ్రులు భయపడిచస్తారు. ఆమెను భర్త వదిలేశాడనే పుకారు వెలువడ్తుందేమో అని వారిభయం!

సరే!Washington D.C.అల్లుని విషయానికొద్దాం. వారి మేనమామ 30 సంవత్సరాల క్రితమే అమెరికాలో Settle అయిపోయాడు. తన కుతుర్లకు అమెరికాలో పుట్టిన ఇండియన్లకుగానీ, అమెరికన్లకు గానీ యిచ్చి వివాహంచేయలంటే భయం, ఎందుకంటే అక్కడ పెళ్లిళ్లనేవి సాధారణంగా Contract Basis మీదనే జరుగుతాయ్, చాలా మంది పెళ్లిళ్లులేకనే కలిసి జీవిస్తుంటారు, పెళ్లిళ్లు చేసుకుంటే మళ్లీ విడాకులు, కోర్టులు, భార్యకు పరిహార పోషణ, భృత్యం ఇవన్నీ ఎందుకని చాలామంది భావిస్తారు. యోహాను సువార్త 4వ అధ్యాయంలో మనం చూసే సమరయ స్త్రీకి కూడా 5మంది భర్తలు. 5 పెళ్లిళ్లు చేసుకొని అందరితో వొకసారి కాపురం చేస్తోందో లేక వొకరివెంట వొకరిని పెళ్లిచేసుకొని విసిగి పోయి అందరికి విడాకులిచ్చి యిక పెళ్లి, విడాకులు అనే బాదరబందీ వద్దనుకొని వొకన్ని వుంచుకొని అతనితో అక్రమ జీవితం జీవిస్తోందో ఏమో మనకు తెలియదు. ప్రభువామెతో మాట్లాడ్తూ స్పష్టంగా 'నీకు ఐదుగురు పెనిమిట్లుండిరి, ఇప్పుడున్న వాడు నీ పెనిమిటి కాడు' అని చెప్పాడు, ఆమెను సంధించిన 7వ వ్యక్తి సాక్షాత్తుగా పరలోకం నుండి దిగివచ్చిన దైవకుమారుడు. ఆయన ఆమెలోని పాపతృష్ట, కామదాహం పూర్తిగా తొలగించి ఆమెకు తనలోని ఆత్మల దాహం (Thirst for Perishing souls) దయచేశాడు. హోల్లెలూయా! ఎంతటి భయంకరమైన పాపపుస్థితిలో ఊరగాయ వలే ఊరి పోయివున్నా మనం నిరీక్షణ కోల్పోకుండా వారికి మనం రక్షణను గూర్చి ప్రకటించాలి. వారికి మన పరలోకరాజును పరిచయం చేయాలి. తక్కింది ఆయనే చూసుకుంటాడు, వేషధారుల కంటే మారిన వేశ్యలు ముందుగా పరలోకంలోనికి ప్రవేశించవచ్చు. కొన్నిసార్లు నేనలాంటి వారికి సువార్తనందించి ఆశ్చర్యకరమైన ఫలితాలు చూశాను, కొంత సమయం క్రితం కామతృష్ణతో, పాపదాహంతో నిండివున్న సమరయ స్త్రీ క్రీస్తు ఆమెను సంధించింతర్వాత ఆమె తక్షణం ప్రభుని సాక్షిగా మారిపోయి దాదాపు ఆ గ్రామంలో వున్న వారందరినీ ప్రభుని పాదాల చెంతకు నడిపించింది. తన సాక్ష్యం ద్వారా. అందుకే మనం ఎట్టివారిని గూర్చికూడా నిరాశ చేసికొనక ప్రార్థించి వారికి ప్రభుని పరిచయం చేద్దాం. రక్షణ సువార్తను అందించుదాం. సరేనా? Perhaps she has become the first lady evangelist in the Testament.

ఇక Washington D.C లో నన్ను Airport లో receive చేసుకున్న యువకుడు కారునుhigh Speed లో తోలుతున్నాడు, వాని వెర్రితోలడం చూస్తే వాడెక్కడైనా Accident చేసి తీర్తాదేమో అనిపించింది, నాకు. నా ఆత్మలో వాని వెర్రితోలడాన్ని గూర్చి